జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 1-6-2025 




## నక్సలిజాన్ని వామపక్షాన్ని అంతం చేయడం ఎవరికి సాధ్యం కాదు

**బిజెపి పరిపాలనపై సిపిఐ జాతీయ నాయకులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి ధ్వజం**

సుల్తానాబాద్ మే 31 (ప్రజా జ్యోతి): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సుల్తానాబాద్ మండల నాలుగవ మహాసభ కనుకుల గ్రామం గోపికృష్ణ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. మహాసభకు ముందు అరుణ పతాకాన్ని సిపిఐ జాతీయ నాయకులు కామ్రేడ్ చాడ వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. మహాసభ అమరవీరులకు సంతాపం ప్రకటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ మహాసభకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కడారి సునీల్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ నాయకులు మాజీ శాసనసభ ఫ్లోర్ లీడర్ కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి గారు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకర్ గారు సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర సదానందం గారు మహాసభలో పాల్గొనే ప్రసంగించడం జరిగింది.

మిగతా 4లో...




# ముగిసిన ధాన్యం కొనుగోళ్లు

- కొనుగోలు చేసింది 3,08,683 మెట్రిక్ టన్నులు
- ధాన్యం విలువ రూ. 716.12 కోట్లు
- రైతులకు చెల్లించింది రూ. 695 కోట్లు
- అన్ని కొనుగోలు కేంద్రాల మూసివేత

**కరీంనగర్** : యాసంగి ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయి. జిల్లావ్యాప్తంగా వరిధాన్యం కొనుగోలు కోసం ఏర్పాటు చేసిన 325 కేంద్రాలను మూసేశారు. ఈ సీజన్‌లో 51,965 మంది రైతుల నుంచి 716.12 కోట్ల రూపాయల విలువ చేసే 3,08,683 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇప్పటికే 50,441 మంది రైతుల ఖాతాల్లో 695.07 కోట్ల రూపాయలు జమ చేశారు. మరో 1,524 మంది రైతులకు 21.5 కోట్ల రూపాయలను చెల్లించాల్సి ఉంది. ఒకటి, రెండు రోజుల్లో ఈ సొమ్ము రైతుల ఖాతాల్లో జమ అవుతుందని అధికారులు తెలిపారు. జిల్లాలో ఈ సీజన్‌లో 2,66,896 ఎకరాల్లో వరి సాగు చేశారు. ఈ విస్తీర్ణం నుంచి 5,86,723 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు.మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్‌కు వస్తుందని అంచనా వేసిన జిల్లా యంత్రాంగం జిల్లావ్యాప్తంగా 325 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. 45 రోజులపాటు అన్ని గ్రామాల్లో ధాన్యం సేకరణ నిర్వహించి 3,08,683 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందులో 2,75,989 మెట్రిక్ టన్నులు దొడ్డు రకం, 32,694 మెట్రిక్ టన్నులు సన్నరకం ధాన్యం ఉన్నాయి.

# వడ్డెర బస్తీవాసులకు డ్రిల్లింగ్ మిషన్ల పంపిణీ

**అగ్నిప్రమాద బాధితులను అన్ని విధాలా ఆదుకున్న బండి సంజయ్**

**కరీంనగర్ బ్యూరో, మే 31, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ లోని వడ్డెర బస్తీ వాసులకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు డ్రిల్లింగ్ మిషన్లను అందజేశారు. గతంలో అగ్ని ప్రమాదం జరిగి వడ్డెరబస్తీలోని దాదాపు 25 ఇండ్లు పూర్తిగా దగ్ధమైన సంగతి తెలిసిందే.

మిగతా 3లో...



# టేకుర్తి లో ఇదిరమ్మ ఇండ్ల కి భూమి పూజ



**ఇల్లందకుంట, మే31( ప్రజాజ్యోతి ):**
తెలంగాణ ప్రభుత్వము అత్యంత ప్రతిష్టాత్మకంగా పేదవారికి ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమాన్ని ఇల్లందకుంట మండలం టేకుర్తి గ్రామంలో ఇల్లందకుంట మండల కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు తోడేటి కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు తోడేటి కిషన్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు గ్రామంలో తోడేటి రవళి, ఉయ్యాల భాగ్యలక్ష్మి, ఎలివేణి లక్ష్మి ఇండ్ల కి ముగ్గు పోసి భూమి పూజ నిర్వహించారు..ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ ప్రభుత్వంకి, వొడితల ప్రణవ్ కి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోడేటి మధుకర్, మోతే మహేందర్, ముద్రవేణి రాములు కార్యకర్తలు పాల్గొన్నారు..

## పశువుల అక్రమ రవాణా నివారణకు పటిష్ట చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అక్రమ రవాణా పాల్పడే వారి పై కఠిన చర్యలు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), మే-31:**
బక్రీద్ పండుగను పురస్కరించుకొని పశువుల అక్రమ రవాణా నిరోధానికి జిల్లాలో అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 7 న బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులు, ఎద్దులు, కోడె దూడలను అక్రమంగా తరలించకుండా జిల్లాలో 3 చెక్ పోస్ట్ లను బసంత్ నగర్ దుబ్బపల్లి, గుంపుల వద్ద ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పోలీసు, పశుసంవర్ధక శాఖ అధికారులు సంయుక్తంగా చెక్ పోస్ట్ లలో విధులు నిర్వహిస్తున్నారని , ఈ చెక్ పోస్టుల 24 గంటల పాటు పనిచేస్తాయని అవసరమైతే మరో చెక్ పోస్ట్ కూడా ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు.పశువుల తరలించే వాహనం వాహన డ్రైవర్ వివరాలు ఉన్న వారి అమ్మిన వారి వివరాలు ఎక్కడి నుంచి ఎక్కడి వరకు తీసుకెళ్తున్నారని వివరాలను అధికారులు పరిశీలిస్తారని తెలిపారు. మరియు పశువుల మార్కెట్ (సంత)లో కూడా పశువులను కొనడం కానీ అమ్మడం కానీ చేయడం వెంటనే నిలిపివేయాలని, బక్రీద్ పండుగకు అక్రమంగా ఆవులు ఎద్దులు లేక దూడలను రవాణా అడ్డుకోవడం లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రజలు కూడా పూర్తిగా సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పలు శుభ కార్యక్రమాలలో
# పాల్గొన్న ప్రణవ్ బాబు



**వీణవంక మే 31(ప్రజాజ్యోతి ):**
వీణవంక మండలం రామకృష్ణ పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గోటే రాజయ్య కుమారుడు ఇటీవల వివాహం జరిగింది. నూతన వధువరులను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితేల ప్రణవ్ బాబు హాజరై నూతన వధూవరులు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సాహెబ్ హుస్సేన్,కొమ్మిడి రాకేష్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, రషీద్,చాడ రాజేందర్ రెడ్డి, గట్టయ్య,మేక వీరయ్య, గంగాడి రాజిరెడ్డి,శ్రీనివాస్, నాయకులు ఒరెం అఖిల్ తదితరులుపాల్గొన్నారు.

# వికాస తరంగిణి ఆధ్వర్యంలో స్వర్ణామృత ప్రాశన కార్యక్రమం

**జమ్మికుంట, మే 31 (ప్రజాజ్యోతి) :**
శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో సమాజసేవలో భాగంగా వికాస తరంగిణి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వర్ణమృత ప్రాశన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా వికాస తరంగిణి జిల్లా అధ్యక్షులు గౌతమ్ రావు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అధ్యక్షులు ముక్క జితేందర్ గుప్తా మాట్లాడుతూ, మొదటి విడత ఔషధం 6 నెలల వయసు నుండి 16 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న 260 పిల్లలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున ఉదయం 7-00 గంటలకు నుండి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం జమ్మికుంట లో స్వర్ణమృత ప్రాసన ఔషధం ను ఉచితంగా పంపిణీ చేస్తాం అని పేర్కొన్నారు. ఈ ఔషధం ద్వారా పిల్లలకు రోగనిరోధక శక్తిని, జీర్ణక్రియను, మేధస్సును, జ్ఞాపక శక్తిని, మాటలు సరిగా రావడానికి తోడ్పడుతుందని, కోపాన్ని తగ్గిస్తుందని తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని జమ్మికుంట చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ఉన్న చిన్న పిల్లల తల్లితండ్రులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని జమ్మికుంట వికాస తరంగిణి శాఖ వారు తెలిపారు. అనంతరం చిన్నపిల్లలకు చుక్కల మందు కొంచెం పెద్ద పిల్లలకు మాత్ర ను అందించి



కార్యక్రమాన్ని ఇలాంటి మంచి కార్యక్రమాలను చేపడుతున్న వికాస తరంగిణి వారికి సహకరిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అధ్యక్షులు జితేందర్ గుప్తా గారికి పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి జిల్లా అధ్యక్షులు గౌతం రావు ఆలయ చైర్మన్ ముక్క జితేందర్ గుప్తా, ఆలయ అర్చకులు డింగరి హరికృష్ణమాచార్యులు, ప్రముఖ వ్యాపారులు పుల్లూరి ప్రభాకరరావు, బచ్చు వీరలింగం, ముక్క శివకుమార్, రిటైర్డ్ సిహెచ్ఓ శంకర్ రెడ్డి, ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ సురేష్ బాబు, అంతం రాజిరెడ్డి, పుల్లూరి శ్రీనివాస్, వెంకన్న, రవీందర్, ముస్కే వీరరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు

**ఐ అండ్ పి ఆర్ లో రాజ్ కుమార్ మంచి పేరు సంపాదించుకున్నారు..**

**కరీంనగర్ సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి లక్ష్మణ్ కుమార్**

**కరీంనగర్ బ్యూరో, మే 31, (ప్రజాజ్యోతి):**
ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు అత్యుత్తమ సేవలు అందించినప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని కరీంనగర్ సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఇందుకు గత 36 సంవత్సరాలుగా పలుచోట్ల పనిచేసి అటు అధికారులు ఇటు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకొని పదవి విరమణ పొందిన రాజకుమార్ నిదర్శనమని తెలిపారు. కరీంనగర్ సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దామ రాజ్ కుమార్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ లోని సప్తగిరి కాలనీలో ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సమాచార శాఖలో పని చేయడం ఒక గొప్ప అదృష్టమని, ఈ శాఖలో పని చేయడం వల్ల అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే భాగ్యం కలుగుతుందన్నారు. జూనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్ కరీంనగర్ కార్యాలయంలో వృత్తి నిబద్ధతతో అంకితభావంతో విధులు నిర్వర్తించారని, అటు అధికారులు ఇటు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. సౌమ్యుడిగా, వివాద రహితుడిగా తన పని తాను చేసుకుంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని, ఇలా నిబద్ధతతో విధులు నిర్వర్తించేవారు చాలా అరుదుగా ఉంటారని పేర్కొన్నారు. ఇన్ని రోజులు ఉద్యోగం పట్ల అంకితభావంతో పనిచేసిన రాజకుమార్ ఇకపై కుటుంబ



సభ్యులతో మెదులుతూ ప్రశాంతమైన జీవనం సాగించాలని లక్ష్మణ్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా కరీంనగర్ సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, అధికారులు, సిబ్బంది రిటైర్డ్ అధికారులు, బంధుమిత్రులు రాజ్ కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజకుమార్ తో ఉన్న అనుబంధము, ఆత్మీయతను పలువురు అధికారులు, ఉద్యోగులు నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జేఆర్ఈ ఉషారాణి, రిటైర్డ్ సీఐ ఏ సత్యనారాయణ డిప్యూటీ ఇంజనీర్ నర్సింగ్ రావు సమాచార శాఖ రిటైర్డ్ అధికారులు పూర్ణచందరు, కనకయ్య, భూమయ్య శంకరయ్య చంద్రయ్య, కరీంనగర్ కార్యాలయ సిబ్బంది శ్రీధర్ శివాని పీ చిట్టమ్మ,ఆయేషా జగన్ బండారి భూమేష్ శ్రీనివాస్ తిరుపతి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుడిని పరామర్శించిన ఉదయ్ నందన్ రెడ్డి

**వీణవంక మే 1:(ప్రజాజ్యోతి):**
వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంగాడి తిరుపతిరెడ్డి ఇటీవల మోటార్ సైకిల్ ప్రమాదానికి గురి కావడంతో యూత్ టివి సీఈవో పాడి ఉదయ్ నందన్ రెడ్డి పరామర్శించారు. గాయనికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ప్రభాకర్,సమ్మిరెడ్డి,చిట్టి, ప్రభాకర్,వంశీ,రాకేష్, కుమారస్వామి,నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలి



**కోనరావుపేట:మే.31(ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలోని ప్రధాన రహదారి అయిన సిరిసిల్ల నుండి సిరికొండ, నిజామాబాద్ జిల్లా వెళ్లాల్సిన రహదారి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతామని, దానికి కావలసిన నిధులు మంజూరు చేసింది అని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు నిర్మాణాలు చేపట్టలేదని అన్నారు రానున్న రోజుల్లో వర్షాలు కురిస్తే ప్రధాన రహదారి వెంకట్రావుపేట కొండాపూర్ మధ్యలో వరద తాకిడికి ఎన్నోసార్లు బ్రిడ్జి కొట్టుకో పోయిందని దానివలన అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాల్సిన ప్రజలు వేళ్ల లేఖ చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.అలాగే మండలంలోని తాహసిల్దార్ కార్యాలయాలకు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలంటే చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు వెంకట్రావుపేట బావుసాయిపేట గ్రామాల మధ్య హై లెవెల్ బ్రిడ్జి నిజామాబాద్ మామిడిపల్లి, హై లెవెల్ బ్రిడ్జిలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది అని ప్రగల్భాలు పలకడం తప్ప పనులు మాత్రం కావడం లేదనీ రానున్న రోజుల్లో వర్షాలు కురిస్తే ప్రధాన రహదారులు పరిస్థితి దయనీయంగా ఉంటుందనికాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచినా ఏ ఒక్క పని కూడా పూర్తిచేయక పోవడం చాలా సిగ్గు చేటని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వనికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పుతారాని అన్నారు ఇ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మిరియాల్కర్ బాలాజీ నాయకులు బైరగోని సురేష్, మాజీ జడ్పీటీసీ పల్లం అన్నపూర్ణ, మాజీ వైస్ఎంపీపీ తీగల రవీందర్, గౌడ్ నందగిరి నారాయణ, సురేష్ రావు,తీగల జయశ్రీ, దుర్గం తిరుపతి, శ్రీనివాస్, నాగుల మల్లేశం, తాళ్లపల్లి విజయ్, యశోద రాజు,తీగల రాజు,సుమన్, మధసు రాజేశం, ముష్కం శ్రీనివాస్ ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**కోనరావుపేట:మే.31(ప్రజా జ్యోతి):**వేములవాడ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు బత్తుల దేవరాజు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు



పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. దేవరాజు పిల్లల పై చదువులకు తమ వంతు చేయూత అందిస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్ లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, మారం కుమార్, గోలి మహేష్, అంజద్ పాషా, సాయికుమార్ తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉదయ్ నందన్ రెడ్డి



**వీణవంక మే 31:(ప్రజాజ్యోతి)**
:వీణవంక మండల కేంద్రానికి చెందిన బొమ్మ సరోజన అశోక్ గౌడ్ కూతురు శిరీష –మహేష్ వివాహనికి యూప్ టీవీ సీఈవో పాడి ఉదయ్ నందన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పీటీసీ దాసారపు ప్రభాకర్, సమ్మిరెడ్డి,అమృత ప్రభాకర్, సమిడ్ల చిట్టీ,మర్రిరవి,అప్పని కొమురయ్య,దాసారపు లోకేష్,చందు,వంశీకృష్ణ,తోట్ల రాకేష్,నాగరాజు,తాళ్లపెల్లి కుమారస్వామి,కోరే రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర బస్తీవాసులకు డ్రిల్లింగ్ మిషన్ల పంపిణీ

### అగ్నిప్రమాద బాధితులను అన్ని విధాలా ఆదుకున్న బండి సంజయ్



**కరీంనగర్ బ్యూరో, మే 31, (ప్రజాజ్యోతి):**
కరీంనగర్ లోని వడ్డెర బస్తీ వాసులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు డ్రిల్లింగ్ మిషన్లను అందజేశారు. గతంలో అగ్ని ప్రమాదం జరిగి వడ్డెరబస్తీలోని దాదాపు 25 ఇండ్లు పూర్తిగా దగ్ధమైన సంగతి తెలిసిందే. ఇంటి సామాను, సర్టిఫికెట్లు, డబ్బులు సైతం ఆ ప్రమాదంలో బూడిదయ్యాయి. నాడు బాధితులను పరామర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ బాధిత కుటుంబాలకు తినడానికి ఇబ్బంది లేకుండా 3 నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఆ తరువాత బాధిత కుటుంబాలు మళ్లీ ఇండ్లు నిర్మించుకునేందుకు అవసరమైన ఆర్థిక సాయం అందించారు. ఈరోజు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ లాడ్స్ నిధుల నుండి 13 డ్రిల్లింగ్ మిషన్లను కొనుగోలు చేసి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు, స్థానిక బీజేపీ నేతలతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ గతంలో కరీంనగర్ ప్రశాంత్ నగర్ లోని వడ్డెర బస్తీలో దగ్ధమైన గుడిసె వాసులను అన్ని విధాలా ఆదుకునేందుకు క్రుషి చేస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలు తాత్కాలిక షెల్టర్ల ఏర్పాటుకు ఆర్థిక సాయం అందించడంతోపాటు నిత్యావసర వస్తువులను పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈరోజు వారి బతుకు దెరువుకు అవసరమైన 13 డ్రిల్లింగ్ మిషన్లను ఎంపీ లాడ్స్ నుండి కొనుగోలు చేసి బాధితులకు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు.

# కరీంనగర్ నుండి వచ్చే మురికినీరుతో బొమ్మకల్ పంట పొలాలకు , భూగర్భ జలాలకు తీవ్ర నష్టం కలుగుతుంది

**- మురికి నీరును మళ్ళించడానికి చర్యలు తీసుకోండి, డ్రైనేజీ సిస్టం, సిసి రోడ్డు ఏర్పాటు చేయండి ...**

**- కేంద్ర మంత్రి బండి సంజయ్, మున్సిపల్ కమిషనర్ ను కలిసి గోడును విన్నవించిన బొమ్మకల్ ప్రజలు , మాజీ ఎంపీటీసీ దాడి సుధాకర్**



**కరీంనగర్ బ్యూరో, మే 31, (ప్రజాజ్యోతి):**
కరీంనగర్ పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే మురికి నీరు మానేరు వాగులోకి మళ్ళించడంతో తీవ్రసమస్యలు తలెత్తుతున్నాయని, ముఖ్యంగా వాగు సమీపాన ఉన్న బొమ్మకల్ ప్రాంతరైతులు పంట నష్టపోయే పరిస్థితులుతలెత్తయని, భూగర్భజలాలుకలుషితమవుతున్నాయని బొమ్మకల్ ప్రజలు, మాజీ ఎంపిటిసి దాడి సుధాకర్ శనివారం రోజున కేంద్ర మంత్రి బండి సంజయ్ , కరీంనగర్ మున్సిపల్ ను కలిసి తమ సమస్యను విన్నవించారు. కరీంనగర్ పట్టణంలోని అనేక ప్రాంతాలలోని మురికి నీరు పూర్తిగా మానేరు వాగులోకి వస్తుందని , దీంతో మురికి నీరంతా వాగులోనే నిలిచి తీవ్ర దుర్గంధం వెదజల్లడమే కాకుండా, భూగర్భ జలాలు కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు . వాగు సమీపాన పంట పొలాలు కలిగిన రైతులు కుంటలుగా మారిన మురుగునీరు మీదుగా నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిందన్నారు. ఇక్కడి ప్రాంతంలోని మురికినీరు వాగులోకి ఇంకిపోవడంతో పంట పొలాల బావులు, బోర్ల నుండి వచ్చే నీరు కూడా కలుషితమై దుర్గంధంతో వస్తున్నాయని, దీంతో పంటలు పండే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బొమ్మకల్ ప్రాంతం భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని , దీంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. అందుకే కరీంనగర్ పట్టణం నుండి వాగులోకి వస్తున్న మురికి నీరును మళ్ళించడానికి తగిన చర్యలు తీసుకొని, డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేసి, ఇక్కడి ప్రాంతంలో రైతులు తమ పొలాలకు వెళ్లడానికి సిసి రోడ్డు కూడా ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను బొమ్మకల్ ప్రాంత ప్రజల పక్షాన మాజీ ఎంపీటీసీ దాడి సుధాకర్ ఈ సందర్భంగా కోరారు.

# వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ శిక్షణా కార్యక్రమం

**వీణవంక మే 31:(ప్రజాజ్యోతి):**
వీణవంక మండలం చల్లూరు, ఎల్బక,మామిడాలపల్లి గ్రామంలలోని రైతులకు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు,అధికారులు హాజరై మాట్లాడుతూ



కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో లో సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యం తో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమం ను 15 రోజులు నిర్వహించడం జరుగుతుంది.వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం,కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరుగుతుంది. కృషి విజ్ఞాన కేంద్రం,రైతులకు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను, నూతన సాంకేతిక పరిజ్ఞానం గూర్చి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి నుండి డా.సునీత,డా.శివకుమార్, డా. మహేష్,విస్తరణ విభాగం శాస్త్రవేత్త,ప్రభాకర్ మత్స్య శాస్త్రవేత్త,మండల వ్యవసాయ అధికారి గణేష్ వ్యవసాయ విస్తరణ అధికారి శ్రావణ్ పాల్గొనడం జరిగింది.

# నక్సలిజాన్ని వామపక్షాన్ని అంతం చేయడం. ఎవరికి సాధ్యం కాదు

**బిజెపి పరిపాలనపై సిపిఐ జాతీయ నాయకులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి ధ్వజం.**

**సుల్తానాబాద్ మే 31 (ప్రజా జ్యోతి):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సుల్తానాబాద్ మండల నాలుగవ మహాసభ కనుకుల గ్రామం గోపికృష్ణ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. మహాసభకు ముందు అరుణ పతాకాన్ని సిపిఐ జాతీయ నాయకులు కామ్రేడ్ చాడ వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. మహాసభ అమరవీరులకు సంతాపం ప్రకటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఈ మహాసభకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కదారి సునీల్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ నాయకులు మాజీ శాసనసభ ఫ్లోర్ లీడర్ కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి గారు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకర్ గారు సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాంద్ర సదానందం గారులి మహాసభలో పాల్గొనే ప్రసంగించడం జరిగింది. మహాసభ ముఖ్య అతిథిగా విచ్చేసిన కామ్రేడ్ చాడ వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ దేశంలో దోపిడీ పీడన వ్యవస్థ ఉన్నంతకాలం నక్సలి జాన్ని వామపక్షాన్ని అంతం చేయడం నిర్మూలించడం ఎవరికి సాధ్యపడదని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న నరహంతక ఫాసిస్ట్ రాక్షస విధానాన్ని తీవ్రంగా ఖండించారు. నక్సలిజాన్ని వామపక్షాన్ని అంతం చేయడానికి ముందు. వారు ఏ ఆశయ సాధన కోసం ఏ సమసమాజ సాధన కోసం దశాబ్దాల కాలం నుంచి పోరాటం చేస్తున్నారో ముందు ఆ సమస్యలు నిర్మూలించండి అని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి హితవు చెప్పారు. కార్మికులు కర్షకులు పీడిత తాడిత



ప్రజానీకానికి కమ్యూనిస్టు పార్టీ అండగా పోరాటాలు చేస్తుందని 100 సంవత్సరాలు దాటి అమరులు అందించిన ఆశయ సాధన కొరకై పోరాటాలు చేస్తూనే ఉంటుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆర్ గ్యారంటీలను అమలు చేయకపోతే ఇబ్బందులు ప్రభుత్వానికి ఎదురు కాక తప్పదని ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో అనవసరపు అడ్డగోలు కోరీలు పెట్టి దాటవేయడం మంచిది కాదని ప్రభుత్వానికి సూచించారు. ఈ మహాసభలో పూసల రమేష్ మినుగు సధాకర్,వెంకటేష్,రాజమల్లు, పెరిక కనకయ్య, జెట్టి సంపత్, బొజ్జ రవి, బొజ్జ సతీష్,మఠ్రి రాజు, సొల్లురి శ్రీనివాస్, సుఖ మల్లయ్య,శారద,లక్ష్మి,కేతమ్మ, కొమురక్క,కనకమ్మ, 23 గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలు యూనియన్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

**-పొగాకు వాడకాన్ని ఆపేయండి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి**

**-పొగాకు వాడటం వల్ల మీకే కాకుండా ఎదుటి వారి ప్రాణాలకు కూడా హాని కలుగుతుంది**




**జగిత్యాల, మే31, ప్రజాజ్యోతి:** అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని ఆధ్యాత్మిక కుటుంబం సభ్యులు పొగాకు వలన కలిగే అనర్థాలగురించి తెలిపారు ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక కుటుంబం సంఘ సభ్యుడు మాజీ వాసవి క్లబ్ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ కమిటీ సభ్యుడు సూర శ్రీనివాస్ మాట్లాడుతూ పొగాకు వాడటం అనేక అనర్థాలకు దారితీస్తుంది ఆరోగ్యాన్ని గుల్ల చేస్తుంది అని తెలుపుతూ వాటి వల్ల వచ్చే అనర్థాలు గురించి కూడా ఒక పా%శీ%లెంట్ ద్వారా వివరించారుసిగరెట్ లో పొగాకు ఉన్నంత వరకూ నోట్లో వెలుగుతుంది. కాల్చేసాక కాళ్ళకింద వేసి తొక్కేస్తాం నువ్వు ఏమిటో నీకు తెలుసు అదే పొగాకు వాడటం వలన ఏదో ఒకరోజు కాలం కాలగర్భంలో నిన్ను తొక్కేస్తుంది పొగాకు లేని సిగరెట్ పీకని విసిరేసినట్లు జీవం లేని నీ శవాన్ని విసిరి అవతల పడేస్తారు. అదీ నీ విలువ...తగలబెడితే నీ బూడిద తీసుకెళ్లి ఏ నదిలోనో కలిపేస్తారు పూడ్చిపెడితే నెలల తరబడి కుళ్ళిపోతూ ఉంటుంది నువు పొడర్లూ, క్రీములూ అద్ది పోషించుకున్న నీ శవం.వెలిగినంతసేపే గర్వంగా ఉంటుంది,సిగరెట్ కైనా నీకైనా, ఒక్కసారి వెలుగు కోల్పోతే అందరూ చేరేది మట్టిలోనికే. నీ డబ్బు,నీ పేరు,నీ కులం,నీ మతం,నీ హోదా,నీ అందం అన్నీ నీ శవం ముందు కూర్చుని ఏడుపు నటిస్తూ ఉంటాయి ఏమొచ్చింది నీతో? ఏం మిగిలింది నీకు?నువ్వు పంచిన ప్రేమ,నువ్వు కల్పించిన నవ్వులు..ప్రతి వర్షపు చినుకూ జతకట్టి చెరువుని నింపినట్లు,నీకోసం ప్రేమగా కారే ప్రతి కన్నీటి బొట్టూ జతకట్టి నీ చితి వద్ద జ్ఞాపకంగా జనిస్తాయి. కట్టెగా కాలిపోకు,జ్ఞాపకంగా మిగిలిపో.మహర్షిలా మరణం పొందు,మరో జన్మ అక్కరలేదు తాగినా పొగ పీల్చిన ముప్పేసిగరెట్లతో గుండెజబ్బులు, క్యాన్సర్ల వంటి రకరకాల జబ్బుల ముప్పు పెరుగుతుంది. ఈ విషయం తెలిసినా కూడా కొందరు రోజుకు ఒకట్రెండు సిగరెట్లు తాగితే ఏమీ కాదులే అని భావిస్తుంటారు. ఇది నిజం కాదని బయటపడింది. సిగరెట్లు కాల్చే అలవాటు లేనివారితో పోలిస్తే.. జీవితకాలంలో సగటున రోజుకు ఒక సిగరెట్ తాగినవారికి అకాల మరణం ముప్పు 64% పెరుగుతుండటం గమనార్హం. ఇక సగటున రోజుకు 1-10 సిగరెట్లు తాగేవారికిది 87% వరకూ ఉంటోంది. ఈ పొగ సంబంధ మరణాలకూ వూపిరితిత్తుల క్యాన్సర్కూ బలమైన సంబంధం ఉంటున్నట్టూ పరిశోధకులు గుర్తించారు. రోజుకు సగటున ఒకటి, అంతకన్నా తక్కువ సిగరెట్లు కాల్చేవారికి వూపిరితిత్తుల క్యాన్సర్తో మరణించే ముప్పు 9% ఎక్కువగా ఉంటోంది. అదే 1-10 సిగరెట్లు తాగేవారికిది 12% అధికంగా ఉంటోంది. అంతేకాదు.. ఎంఫీసీమా వంటి శ్వాసకోశ సమస్యలు, గుండె జబ్బుల మూలంగా తలెత్తే మరణం ముప్పు సైతం వీరికి ఎక్కువగానే ఉంటుండటం గమనించాల్సిన విషయం అని తెలిపారు.పొగాకు తినడం వల్ల సిగరెట్ తాగడం వల్ల నష్టాల్లో ప్రతి సిగరెట్ డబ్బా పైన గుట్కా ప్యాకెట్ పైన డేంజర్ ను తెలుపుతూ మాకు ఇస్తూ మనిషికి హానికరమని చెప్పినప్పటికీ కూడా ప్రజలకు తెలిసి కూడా వాటిని వాడకంలోకి నిత్యవసర వస్తువు లాగా మనిషి లొంగిపోతున్నాడు కావున ఒక మనిషి ప్రాణం కాపాడే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాల తగు చర్య తీసుకుని ఈ ఉత్పత్తి ఫ్యాక్టరీలను ఇండియా మొత్తంలో బందు చేసినప్పుడు అది మనిషిని కాపాడిన వారముఅయితామని తెలియజేసారు ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక సభ్యులు సూర శ్రీనివాస్ ,నూనె కుమార్, యంసాని శ్రీనివాస్, జిడిగే శ్రీనివాస్ పోకల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హరిజన సంఘం ఆధ్వర్యంలో డక్కలి కళాకారులచే జాంబవ పురాణం ప్రదర్శన

**మాదిగ కులస్తుల పుట్టు పూర్వోత్తరాలను**

**వివరించిన కళాకారులు..**

**5రోజులుగా లంబడిపల్లిలో కళాకారుల ఆట,పాట,మాట...**



**చిగురుమామిడి మే 31(ప్రజా జ్యోతి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామంలో హరిజన సంఘం ఆధ్వర్యంలో డక్కలి కళాకారులుచే జాంబవ పురాణంపై గత ఐదు రోజులుగా ప్రదర్శన చేసి బ్రహ్మ,విష్ణు,మహేశ్వర స్వాముల చరిత్రను ప్రజలకు కండ్లకు కట్టినట్లు వివరించారు.జాంబవ పురాణం అనే కథ ద్వారా ఆడుతూ పాడుతూ మాదిగ కుల పుట్టుపూర్వోత్తరాలను వివరించారు.రెడ్డి ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,యాదవ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు చందబోయిన సంపత్ యాదవ్ లు మాట్లాడుతూ డక్కలి కళాకారులు క్రమక్రమంగా అంతరించిపోతున్న నేటి రోజుల్లో వారిని ప్రోత్సహించి వారి కలల ద్వారా ప్రజలకు వివరించడం చాలా సంతోషనీయమని కళాకారులను అభినందించారు.చాలా సంవత్సరాల తర్వాత జాంబవ పురాణం చరిత్రను చూడడం సంతోషంగా ఉందన్నారు.అనంతరం కళాకారులను,హరిజన సంఘం నాయకులను శాలువాలు కప్పి సంపత్ రెడ్డి,సంపత్ యాదవ్ లు ఘనంగా సత్కరించారు.ఈ నాటక ప్రదర్శనలో కళాకారులు తమ తమ పాత్రలో జీవించారు.ఈ కార్యక్రమంలో హరిజన సంఘం నాయకులు మంద కిష్టయ్య,బోట్ల కొమురయ్య,జిల్లెల పోచయ్య,మంద మల్లయ్య,బొట్ల స్వామి,మంద లక్ష్మయ్య,బొట్ల సంపత్,జిల్లెల విఠలయ్య,మంద మొగిలయ్య,రమేష్,మంద నాగరాజు,బోట్ల స్వామి,మంద కుమారస్వామి,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తహసీల్దార్ కి సన్మానం



**మల్లాపూర్ మే 31,ప్రజాజ్యోతి:** మల్లాపూర్ మండలానికి నూతనంగా వచ్చిన తహసీల్దార్ గుగ్గిళ రమేష్ గౌడ్ ని సర్వాయి పాపన్న రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్వాయి పాపన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్లపల్లి రామ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు గొల్లపల్లి రామ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రంగురామా గౌడ్, జాతీయ సంఘం గౌడ సంఘం సలహాదారుడు పొన్నం రామ గౌడ్, ముద్దం సత్యనారాయణ గౌడ్, మల్లాపూర్ సొసైటీ అధ్యక్షులు ముద్దం శరత్, పాపన్న కమిటీ మండల అధ్యక్షుడు బండి లింగస్వామి గౌడ్, ఆనంద్ గౌడ్, నాయకులు వీరేశం, సుద్దాల కార్తీక్ గౌడ్, పొన్నం రామ గౌడ్, పెరుమల అర్జున్, గొట్టిపర్తి రమేష్, శ్రీనివాస్ గౌడ్, రమేష్, ఆకుల గంగాధర్, చిన్ను, నర్సయ్య గౌడ్, రాజా గౌడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.